GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్




సంపుటి : 7 | సంచిక : 203 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 14-01-2025 | పేజీలు : 3

# సోనామార్గ్ టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ



- ఏడాది పొడవునా రవాణాకు నో వర్రీ

**టి మీడియా, జనవరి 13,కాశ్మీర్ :**
లోయలో చలికాలం కురిసే మంచు..రవాణా వ్యవస్థను స్తంభింపజేస్తుంది. లోయను దాటి ఎటు వెళ్లాలన్నా..ఎత్తైన హిమాలయ పర్వత శిఖరాలను దాటి వెళ్లాల్సి ఉంటుంది. పర్వత శ్రేణుల్లో నివసించే గ్రామాలు, పట్టణాలకు బయటి ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోతుంటాయి. ఈ పరిస్థితిని నివారించాలంటే పర్వతాలను అడ్డంగా తొలుస్తూ సొరంగాలను నిర్మించాల్సిందే. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అదే పని చేస్తోంది. శ్రీనగర్‌ను..రోడ్డు మార్గంలో నిరంతరం అనుసంధానించేందుకు అన్ని వైపులా టన్నెళ్లను నిర్మిస్తోంది. అందులో భాగంగా సోన్‌మార్గ్ ప్రాంతంలో నిర్మించిన జడ్ మోర్హ్ టన్నెల్‌ను.. సంక్రాంతి పండుగ పూట ప్రధాని మోదీ ప్రారంభించి దేశ ప్రజలకు అంకితమిచ్చారు.

6.5 కిలోమీటర్ల పొడవైన జెడ్ మోర్హ్ టన్నెల్‌ను..ప్రధాని మోదీ ప్రారంభించారు. దీని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 2,700 కోట్లు వెచ్చించింది. ఈ టన్నెల్ శ్రీనగర్– సోనామార్గ్ మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించడంతో పాటు హిమపాతం వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి నిరంతరాయంగా కనెక్టివిటీని అందిస్తుంది. హిందూ తీర్థయాత్రల్లో అత్యంత క్లిష్టమైన 'అమర్‌నాథ్ యాత్ర'లో సోనామార్గ్ ఒక కీలక మజిలీ. బాల్తాల్ బేస్ క్యాంప్ చేరుకోవాలంటే సోనామార్గ్ పట్టణాన్ని దాటుకుని వెళ్లాల్సి ఉంటుంది. పైగా అమర్‌నాథ్ యాత్రలో హెలీకాప్టర్ ద్వారా వెళ్లేవారు సోనామార్గ్‌లోని హెలీప్యాడ్ నుంచే వెళ్లాల్సి ఉంటుంది. ఆధ్యాత్మికంగానే కాదు, పర్యాటకంగానూ సోనామార్గ్ కీలక ప్రాంతం.ఆధ్యాత్మకం, పర్యాటకం కంటే కూడా భారత ప్రభుత్వానికి ఈ టన్నెల్ వ్యూహాత్మకంగా కీలకం. జమ్ము–కాశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాల్లోని ద్రాస్, కార్గిల్ సెక్టార్లలో భద్రతా విధులు నిర్వహించే సైనికులకు సైతం ఈ టన్నెల్ కీలకం. మొత్తంగా..కశ్మీర్ లోయలో నిర్మించిన జెడ్ మోర్హ్ టన్నెల్.. శీతాకాలపు హిమపాతం ఇబ్బందులను తొలగించడడంతోపాటు స్పెషల్ అట్రాక్షన్‌గా మారుతుంది.ఈ సొరంగం సోన్‌మార్గ్‌తో పాటు, కార్గిల్, లేహ్ ప్రజల జీవితాలను సులభతరం చేస్తుందని ప్రధాని అన్నారు. 'కేంద్రంలో మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2015లో సోన్‌మార్గ్ టన్నెల్ పనులు ప్రారంభమయ్యాయి. నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ సొరంగం నిర్మాణం మా ప్రభుత్వ హయాంలోనే పూర్తైంది. నాకు ఎల్లప్పుడూ ఒక మంత్రం ఉంది. నేను ఏది శంకుస్థాపన చేసినా దాన్ని ప్రారంభిస్తాను. ఈ మొత్తం ప్రాంతంలో ఈ సొరంగం సోన్‌మార్గ్‌తో పాటు పర్యాటకానికి కొత్త రెక్కలు ఇస్తుంది. జమ్ముకశ్మీర్‌లో రానున్న రోజుల్లో రోడ్డు, రైలు కనెక్టివిటీకి సంబంధించిన చాలా ప్రాజెక్టులు పూర్తి కానున్నాయి. ఆస్పత్రులు, కళాశాలల నిర్మాణాలు జరుగుతు న్నాయి. ఇది కొత్త జమ్ముకశ్మీర్' అని ప్రధాని మోదీ అన్నారు.

### చలికాలంలోనూ రోడ్ క్లియర్

జెడ్– మోడ్ టన్నెల్ గురించి తెలుసుకునే ముందు మనం జోజిలా టన్నెల్ ప్రాజెక్టు గురించి తెలుసుకోవాలి. ఆ ప్రాజెక్టు విస్తరణ ప్రక్రియలో భాగంగానే జెడ్–మోడ్? టన్నెల్‌ను కశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్మించింది. జమ్ముకశ్మీర్‌లోని బాల్తల్ గ్రామం నుంచి కార్గిల్ జిల్లాలోని ద్రాస్ పట్టణం వరకు 31 కి.మీ విస్తీర్ణంలో, 18 కి.మీ అప్రోచ్ రోడ్‌తో జోజిలా టన్నెల్ ప్రాజెక్టు ఉంటుంది. దీని పూర్తి పనులు 2030 సంవత్సరం నాటికి పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. ఇక జెడ్– మోడ్? టన్నెల్ అనేది శ్రీనగర్‌ను లద్ధాఖ్‌ను అనుసంధానిస్తుంది. ఎంత మంచు కురిసినా సైన్యం, ప్రజలు రాకపోకలకు అంతరాయం కలగకుండా, ఆధునిక హంగులతో, సురక్షితంగా ఉండే రీతిలో ఈ టన్నెల్‌ను నిర్మించారు. అందుకే దీని నిర్మాణానికి రూ.2,680 కోట్లు ఖర్చు అయ్యింది.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 10 లక్షలమందీ అర్హులు

- ఉపాధి హామీ జాబ్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ ఉండాలి



**టీ మీడియా, జనవరి 13 , హైదరాబాద్ బ్యూరో:**
భూమిలేని నిరుపేద కూలీల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సుమారుగా 10 లక్షల మంది అర్హులు ఉంటారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు ప్రాథమికంగా అంచనా వేశాయి. భూమిలేని వ్యవసాయ కూలీలకు ప్రతి ఏటా రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని సూచించింది.


**ఏటా రూ. 1200 కోట్ల అదనపు భారం :**
దీనికి అనుగుణంగా కసరత్తు చేసిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, రాష్ట్రంలో 29 లక్షల మంది కూలీలకు వ్యవసాయ భూమి లేదని తేల్చింది. ఏడాదిలో కనీసంగా 20 రోజులైన ఉపాధి హామీ పనులు చేసిన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దాని ప్రకారం ఉపాధి హామీ పథకంలో 2023–24 ఆర్థిక సంవత్సరం ఏడాదిలో దాదాపుగా 10 లక్షల మంది కూలీలు 20 రోజుల పాటు పనిచేసినట్లు వెల్లడైంది. ఆ లెక్కన లబ్ధిదారులకు ఆర్థిక సాయం పంపిణీ చేయడానికి ఏటా రూ.1200 కోట్ల మేరకు అవసరమవుతాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అంచనా వేస్తోంది.

**ఆర్థిక సాయం అర్హుల నిబంధనలు**
ధరణి పోర్టల్‌లో తమ పేరుపై భూమి లేని వారు.ఉపాధి హామీ జాబ్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ ఉండాలి.బ్యాంకు పాస్‌బుక్‌లకు ఆధార్ కార్డు లింక్ తప్పనిసరిగా ఉండాలి.2023–24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసి ఉండాలి.గ్రామపంచాయతీ తీర్మానంలో అభ్యంతరాలు ఉండకూడదు.పైన 3లో..



## కొచ్చిన్ తరహాలో మామునూరు ఎయిర్ పోర్టు

3లో..



## న్యూ ఇయర్ వేడుకలే కార్చిచ్చుకు కారణమా?

- గణనీయంగా పెరుగుతోన్నమృతుల సంఖ్య

**టీ మీడియా, జనవరి 13, కాలిఫోర్నియా:**
అమెరికా కాలిఫోర్నియాలోని లాస్ ఏంజెలెస్‌లో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తోంది. కొన్ని చిన్న మంటలను అదుపులోకి తెచ్చినా పాలిసేడ్స్, ఏటోన్ ప్రాంతాల్లో వ్యాపించిన మంటలను అగ్నిమాపక సిబ్బంది పూర్తిస్థాయిలో అదుపు చేయలేకపోతున్నారు. వేలాది ఇళ్లను బూడిదగా మార్చిన దావాగ్నికి నూతన సంవత్సర వేడుకలే కారణమనే ప్రచారం మొదలైంది. ఆ సమయంలో కాల్చిన బాణాసంచానే కార్చిచ్చుకు దారితీసిందని వాషింగ్టన్ పోస్ట్ సంచలన కథనం ప్రచురించింది.న్యూయార్ వేడుకల సందర్భంగా కొందరు కాల్చిన బాణాసంచాతో మంటలు అంటుకొని అక్కడ అగ్నిప్రమాదం జరిగింది. గంటల తరబడి యత్నించి వాటిని అగ్నిమాపక సిబ్బంది అదుపులోకి తెచ్చారు. అయితే మిగిలిన చిన్నపాటి 3లో..

## సంవత్సరాలలో 20 లక్షల ఇండ్ల నిర్మాణం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఇందిరమ్మ హౌజ్ ప్రారంభోత్సవం





**టీ మీడియా, జనవరి 13,కూసుమంచి (ఖమ్మం):**
అర్హులైన పేదలకు రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.సోమవారం, ఖమ్మం ఎం.పి. రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి కూసుమంచిలో 5 లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌజ్ నిర్మాణం, దుబ్బతండలో 146.16 లక్షలతో నిర్మించిన గృహ సముదాయాలను ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలో తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరికీ, ప్రజలందరికీ సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. పేదోడి చిరకాల స్వప్నం గత పదేళ్ల కాలంలో అలానే నిలిచి పోయిందని, 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత పరిధిలో 25 లక్షల 60 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించామని, ప్రజలు మార్పు కావాలని ఆకాంక్షించి 2023 ఎన్నికల సమయంలో ఇందిరమ్మ రాజ్యానికి పట్టం కట్టారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇండ్లు, పేదవాడి చిరకాల ఆకాంక్షను నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా, క్రమశిక్షణ పాటిస్తూ పేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి సంవత్సరంలోనే నాలుగు లక్షల 50 వేల ఇండ్లు నిర్మించాలని దృఢ సంకల్పంతో ఉన్నామన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 కు తక్కువ కాకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం సంబంధించి ఆర్థిక సహాయం గ్రీన్ చానెల్ ద్వారా పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు 3లో..









## కత్తులు దూస్తున్న కోళ్లు

గోదావరి జిల్లాల్లో పందాల హడావిడి

3లో..




## తెలంగాణలో చరిత్రాత్మక పథకాలు అమలు

- ఇలాంటివి దేశంలో ఎక్కడా లేవు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

3లో..



## రూ.10 లక్షలలోపు పెండింగ్ బిల్లులు విడుదల

### 26 వేల మంది కాంట్రాక్టర్లకు రూ.506 కోట్ల చెల్లింపు

### ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు

**టీ మీడియా ,డిసెంబర్ 13, అమరావతి :**
ఆర్థికశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు.. వివిధ వర్గాలకు 6700 విడుదల చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాలను మీడియాకు వివరించారు ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్. రూ.519 కోట్లు 3లో..






# కుంభమేళాకు పోటెత్తిన విదేశీ భక్తులు

- గడ్డకట్టే నీటిలో పుణ్య స్నానాలు



**టీ మీడియా, జనవరి 13 , ప్రయాగ్‌రాజ్ :**
ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్?రాజ్ జరుగుతున్న మహా కుంభమేళాకు సోమవారం నాడు భక్తులు పోటెత్తారు. పుష్య పౌర్ణమి కావడం వల్ల ప్రయాగ్?రాజ్?లోని త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు ఆచరించేందుకు భారత్ సహా విదేశాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో వచ్చారు. చలికాలం కావడం వల్ల గడ్డకట్టే స్థితిలో నీరు ఉన్నప్పటికీ విదేశీ భక్తుల బృందం గంగా, యమున, సరస్వతి నదుల పవిత్ర సంగమమైన త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు చేశారు. ఈ క్రమంలో కుంభమేళాలో పాల్గొనడం పట్ల విదేశీ భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

**ఐ లవ్ ఇండియా**
భారత్ చాలా గొప్పదేశమని, మొదటిసారి ఇక్కడ జరిగే కుంభమేళాలో పాల్గొంటున్నానని రష్యాకు చెందిన ఓ భక్తురాలు తెలిపారు. "మేరా భారత్ మహాన్. కుంభమేళాలో మనం అసలైన భారత్ ను చూడవచ్చు. కుంభమేళా జరిగే ప్రదేశంలో శక్తి ఉంది. నేను భారతదేశాన్ని ప్రేమిస్తున్నాను." అని పేర్కొన్నారు.

**హృదయం వెచ్చదనంతో నిండిపోయింది'**
ప్రయాగ్?రాజ్ కుంభమేళాలో పాల్గొనడం గొప్ప అనుభూతి అని బ్రెజిల్?కు చెందిన భక్తుడు ఫ్రాన్సిస్కో తెలిపారు. త్రివేణి సంగమం వద్ద ఉన్న నీరు చల్లగా ఉందని, కానీ స్నానం చేసిన తర్వాత తన హృదయం వెచ్చదనంతో నిండిపోయిందని ఆయన పేర్కొన్నారు. "నేను భారత్?కు రావడం ఇదే మొదటిసారి. యోగా సాధన చేస్తూ, మోక్షాన్ని వెతుకుతున్నాను. ప్రయాగ్?రాజ్ కుంభమేళ అద్భుతంగా ఉంది. భారత్ ప్రపంచానికి ఆధ్యాత్మిక హృదయం" అని ఫ్రాన్సిస్కో అభిప్రాయపడ్డారు.

**అదృష్టంగా భావిస్తున్నా**
త్రివేణి సంగమంలో స్నానం చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని స్పెయిన్?కు చెందిన ఓ భక్తుడు ఆనందం వ్యక్తం చేశారు. స్పెయిన్, బ్రెజిల్, పోర్చుగల్?కు చెందిన చాలా మంది స్నేహితులం కలిసి ఆధ్యాత్మిక యాత్రకు భారత్ వచ్చామని తెలిపారు.

**ఆనందం వ్యక్తం చేసిన ప్రవాస భారతీయుడు**
జర్మనీలో స్థిరపడ్డ ప్రవాస భారతీయుడు జితేశ్ ప్రభాకర్ తన కుటుంబంతో కలిసి త్రివేణి సంగమంలో స్నానమాచరించారు. ఈ క్రమంలో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. " నేను భారత్ నివసిస్తున్నానా? లేదా విదేశాలలో నివసిస్తున్నానా? అనేది ముఖ్యం కాదు. దేశంతో సంబంధం ఉండాలి. నేను ప్రతిరోజూ యోగా సాధన చేస్తాను. నేను ఎల్లప్పుడూ భారత్ రావడానికి ఇష్టపడతాను" అని జితేశ్ ప్రభాకర్ పేర్కొన్నారు.

**ఇక్కడ ప్రజలు చాలా ఫ్రెండ్లీ**
ప్రయాగ్?రాజ్ వీధులు చాలా శుభ్రంగా ఉన్నాయని, ఇక్కడి ప్రజలు చాలా స్నేహపూర్వకంగా ఉన్నారని దక్షిణాఫ్రికాకు చెందిన ఓ భక్తుడు అన్నారు. తాను సనాతన ధర్మాన్ని పాటిస్తున్నానని పేర్కొన్నారు. అలాగే, త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని మరో భక్తురాలు సంతోషం వ్యక్తం చేసింది.

# మీ పోలీసులను మీరే మార్కులు వేయండి

- సేవలపై ప్రజల అభిప్రాయ సేకరణ
- అందుబాటులోకి క్యూఆర్ కోడ్
- స్కాన్ చేసి చెప్పేందుకు వెసులుబాటు

**టీ మీడియా, జనవరి 13 , హైదరాబాద్ బ్యూరో:**
తమ పనితీరును స్వయంగా తెలుసుకుని మెరుగు పరుచుకోవాలి అనుకుంటోంది పోలీస్ శాఖ. అందుకు ప్రజల అభిప్రాయం తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్?ను ప్రవేశపెట్టింది. దీన్ని ఇటీవలే డీజీపీ జితేందర్? విడుదల చేశారు. ఇది అన్ని పోలీస్ స్టేషన్లకు చేరింది. ప్రతి పోలీస్? స్టేషన్? ఆవరణలో ఫిర్యాదుదారులకు కనిపించే విధంగా దీన్ని ఏర్పాటు చేశారు. వివిధ సమస్యలపై ఠాణాలో ఫిర్యాదు చేసిన తర్వాత వారికి అందుతున్న సేవలపై క్యూఆర్? కోడ్ స్కాన్? చేసి అందులో వచ్చే ఫారంపై వివరాలు ఇవ్వాలి. ఇది నేరుగా హైదరాబాద్ డీజీ కార్యాలయానికి చేరుతుంది. ఎవరు సమాచారం ఇచ్చారు అన్నది సంబంధిత స్టేషన్లకు తెలియజేయరు.




**అందులో మీరు ఏం చెప్పవచ్చంటే**
ఫిర్యాదు చేసిన తర్వాత కేసు ఎలా నమోదు చేశారు. ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేశారా లేదా ఎఫ్ఐఆర్ చేశారా లేదాపోలీసులు మాట్లాడిన తీరు ఎలా ఉంది?ట్రాఫిక్? చలాన్ల గురించిపాస్?పోర్టు ధ్రువీకరణ ఏ స్థితిలో ఉంది?ఇతర సేవలు గురించి ఏమైనా చెప్పాలి అనుకుంటు న్నారా?క్యూఆర్? కోడ్ ఎలా స్కాన్ చేయాలి

**సెల్‌ఫోన్‌లో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలి**
ఓపెన్ వెబ్‌సైట్ అని ట్యాప్ షటర్ బటన్ రాగానే దానిపై ట్యాప్ చేయాలి.సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఫాం, పోలీసు శాఖల సేవలపై ప్రజల అభిప్రాయ సేకరణ పేజీ ఓపెన్ అవుతుంది.తెలుగు, ఆంగ్ల భాషల్లో ఒకదాన్ని ఎంచుకోవాలని సూచిస్తుంది. భాష ఎంచుకున్న తర్వాత పేరు, సెల్?ఫోన్ నంబరు, ఈమెయిల్? ఐడీ, అభిప్రా యం, జిల్లా లేదా కమిషనరేట్ పేరు, పోలీస్? స్టేషన్? పేరు నమోదు చేయాలి.తర్వాత మీ అభిప్రాయాన్ని రాయాలి. అలా నింపిన ఫారాన్ని పంపించాలి.అది ఫలితం ఇవ్వకపోవడం వల్ల : పోలీసు శాఖ పని తీసురు గతంలో థర్డ్? పార్టీ విచారణ ద్వారా తెలుసుకునేవారు. ఫిర్యాదు చేసిన వ్యక్తుల్లో కొందరికి హైదరాబాద్? నుంచి కాల్? చేసి వివరాలు సేకరించేవారు. ఇది అంతగా ఫలితం ఇవ్వలేదు. దీంతో ప్రజలు తమ అభిప్రాయాలను ఇచ్చేందుకు కొత్తగా క్యూఆర్ కోడ్‌ను తీసుకొచ్చారు.


# ఇరుముడి మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే



**టీ మీడియా, జనవరి 13, వనపర్తి బ్యూరో :**
ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలోని బెస్తగేరి ఆంజనేయ స్వామి వారి ఆలయంలో సోమవారం నిర్వహించిన ఆంజనేయ స్వామి మాల ధారణ చేసిన స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వాములతో కలిసి ఆంజనేయ స్వామికి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ఆధ్యాత్మికతను పెంపొందించే ఇలాంటి మాలధారణ కార్యక్రమాలు మనలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆధ్యాత్మిక కార్యక్రమాలలో గ్రామంలోని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆగారం ప్రకాష్, క్యామరాజు, బెస్త నారాయణ, సీనియర్ కాంగ్రెస్ లీడర్ గంజాయి రమేష్, ఆంజనేయ స్వామి, మాలధారణ గురుస్వాములు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న ఎనుముల తిరుపతి రెడ్డి

**టీ మీడియా, జనవరి 13, వనపర్తి బ్యూరో :**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి దేవాలయం దేవాలయమును దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి . ఆలయ అర్చకులు తిరుపతి రెడ్డిని సకల మర్యాదలతో స్వాగతం పలకడం జరిగింది. ఎనుముల తిరుపతి రెడ్డి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానీకానికి సకల భోగభాగ్యాలను, సుఖ సంతోషాలను కలిగించాలని ఆ రంగనాయక స్వామిని తిరుపతి రెడ్డి కోరడం జరిగింది.శ్రీ రంగనాయక స్వామి దర్శనం కోసం విచ్చేసిన ఎనుముల తిరుపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసిన శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు , మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, వనపర్తి జిల్లా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భోగి మంటలు

- పాల్గొన్న జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

**టీ మీడియా, జనవరి 13, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని 30వ వార్డ్ జంగిడిపురం అసోసియేషన్ ఆధ్వర్యములో సంక్రాంతి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా వాకిటి.శ్రీధర్ పాల్గొని భోగి మంటలు వెలిగించారు.ఈ సందర్భంగా వాకిటి మాట్లాడుతూ సమాజములో ఉన్న రుగ్మతలు, ఈర్ష్య ద్వేషాలు తొలిగి నూతన ఉత్సాహం నిండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో అస్తాయిశ్వర్యాలతో ఉండాలని కోరారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలని వాసులు కురుమన్న, రఘునాథ్రెడ్డి, మద్దిలేటి, సతీష్ యాదవ్, సుధాకర్, రాంరెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, పాపిరెడ్డి, తిరుపతయ్య, రవీంద్రగౌడ్ , సూర్య శేఖర్ రెడ్డి, శ్రీనువాసులు శెట్టి, కురుమన్న, బాలస్వామి, జంగిడి రాము పోల్గొన్నారు.


# మంద జగన్నాథంకి ఘన నివాళులు

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**టీ మీడియా, జనవరి 13, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణం మాజీ మంత్రి నివాసంలో బి.ఆర్.ఎస్ పార్టీలో సుదీర్ఘకాలం పని చేసి లోక్ సభ సభ్యులుగా దిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా జగన్నాథం విశేష సేవలు అందించారని నాయకులు గట్టు యాదవ్ ,వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్ కౌన్సిలర్ నాగన్న యాదవ్ , నాయకులు గులాం ఖాదర్, రాము , జోహెబ్ హుసేన్ , మాజీ సర్పంచ్ గౌడ నాయక్ , స్టార్ రైమ్ , గంధం విజయ్ , నాగరాజ్ , విజయ మోహన్ బాబు నాయక్ శివ లక్ష్మణ్ వజ్రాల రమేష్ సత్తి కృష్ణయ్య అన్నారు.వారి సేవలు చిరస్మరణీయం అని ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరుకున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**టీ మీడియా, జనవరి 13, వనపర్తి బ్యూరో :**
కొత్తకోట పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన సుబేదమ్మ(65) అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న "జె.ఎస్. రాములు ఫౌండేషన్" స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం మూడు వేల రూపాయలు (3000/-) ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జె.ఎస్.ఆర్. ఫౌండేషన్ నిర్వాహకులు జె.సతీష్ రాజు, 11వ వార్డ్ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్,ఎం.బి.చర్చి చైర్మన్ కృపయ్య,పాస్టర్ నాగభూషణం,ఫోటోగ్రాఫర్ రమేష్ ,కండక్టర్ జయపాల్, మేస్త్రీ బాబు,కర్ణ కుమార్, క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు షిమియాసోన్, సంజీవ,రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బహుమతుల ప్రధానం చేసిన రావుల



**టీ మీడియా, జనవరి 13, వనపర్తి బ్యూరో :**
పర్వతాపూర్ గ్రామ యువత అసోసియేషన్ తరపున నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ శాసనసభలు రావుల చంద్రశేఖర్ రెడ్డి బహుమతులకు ఆర్థిక సహకారం అందించడం జరిగింది. వారు అనువార్య కారణాల వల్ల రాలేకపోయిన అందువలన బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు టీ అమరేందర్ చేతులతో కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రావుల ఫోన్లో మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా ఉండండి ఊరు ప్రతిష్టలు మరింత పెంచండి అని చెప్పడం జరిగింది.

## మందా జగన్నాథం అకాల మరణం తీరని లోటు

- బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్




**టీ మీడియా, జనవరి 13, వనపర్తి బ్యూరో :**
మాజీ ఎంపీ మంద జగన్నాథం మరణం బాధాకరం అని బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్ అన్నారు.మాజీ ఎంపీ మరణం పట్ల ఒక సంతాపం తెలుపుతూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంతో పాటు రాష్ట్రంలోని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం మందా జగన్నాథం ఎనలేని కృషి చేశారు అన్నారు. వారి అకాల మరణం దుర దృష్టకరమని, మంద జగన్నాథం ఆత్మకు శాంతి చేకూరాలి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## పీడీఎస్ రైస్ కేసు నమోదు




**టి మీడియా ,డిసెంబర్ 13, ఆత్మకూరు:**
ఆత్మకూరులోని అభయాంజనేయ స్వామి దేవాలయం ముందు ఒక బొలెరో వాహనం లో పిడీఎస్ రైస్ బ్యాగులను పోలీసులు పట్టుకున్నారు. ఈ బియ్యం మదనాపూర్ వైపు తరలిస్తుండగా పట్టుకున్నారు. డ్రైవర్ సందు నరేందర్ మరియు మదనపురం ఏరుకలి వెంకటేష్ లపై కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి రైసు ఎనిమిది కింటాలు, వీటి యొక్క విలువ 16 వేల రూపాయలు ఒళ్ళు వచ్చింది అంచనా వేశారు. ఆత్మకూరు మండలం సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

# ఘనంగా భోగి మంటలు

- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్



**టీ మీడియా, జనవరి 13, వనపర్తి బ్యూరో :**
దాదాపు 18 సంవత్సరాలుగా చేస్తున్న సంక్రాంతి పండుగ ఉత్సవాలలో భాగంగా, ఈ సంవత్సరం యధావిధిగా వెంగళరావు కాలనీ, ఐజయ్యకాలనీ, జంగిడిపురంలో ఘనంగా భోగి మంటలు వేసుకున్న కాలనీ వాసులు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంక్రాంతి పండుగకు మొదటగా వెంగళరావు కాలనీలో పి.ఈ.టి మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా భోగి మంటలు వేయడం జరిగింది. కాలనీ పెద్దలు అందరూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ప్రజలందరికీ తెలిపారు.

అలాగే ఐజయ్యకాలనీలో యువకులు పెద్ద ఎత్తున భోగిమంటలు వేసి ప్రజల అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆ తరువాత జంగిడీపురంలోని కమిటీ తరపున భోగి మంటలు వేసి కమిటీ మరియు , అఖిలపక్ష ఐక్యవేదిక తరపున అధ్యక్షుడు సతీష్ యాదవ్ పట్టణ జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భోగి రోజున ఈ మంటలతో అందరికీ ఆయురారోగ్యాలు పెంచుతూ భగవంతుడు అందరినీ సమానంగా చూడాలని ఒకేసారి భోగి మంటలు,పొంగల్, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంగళరావు కాలనీవాసులు, ఐజయ్య కాలనీ యూత్, జంగిడిపురం వాసులు నాయకులు పాల్గొన్నారు.

**శాలువాతో సత్కరించిన సతీష్ యాదవ్**
తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి వారి కుటుంబం సోమవారం దర్శనార్థం శ్రీరంగాపూర్ టెంపుల్ రావడం జరిగింది. వారిని ఆహ్వానించి పూజ తర్వాత ఆలయంలోనే శాలువాతో సత్కరించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ చదువుతూనే క్రమంలో ప్రతి సంక్రాంతికి మా ఫ్యామిలీతో శ్రీరంగాపురం వచ్చేవారమని ఇప్పుడు కూడా దైవ దర్శనానికి రావడంతో ఎవ్వరికీ చెప్పి రాలేదని చెప్పారు. సతీష్ యాదవ్ వారితో కలివిడిగా మాట్లాడుతూ భవిష్యత్తులో వనపర్తి అభివృద్ధికి మీరు మరింత కృషి చేయాలని ఉద్ఘాటించారు .



## టీ మీడియా 2025 క్యాలెండర్

- ఆవిష్కరించిన ఆర్కేపీ ఎస్సై జి.రాజశేఖర్

**టీ మీడియా, జనవరి 13, రామకృష్ణాపూర్**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో డిజిటల్ మీడియా రంగంలో రాణిస్తున్న టీ మీడియా 2025 సంవత్సరం నూతన క్యాలెండర్ను సోమవారం రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జి.రాజశేఖర్, ఏఎస్సై ఎస్.వెంకన్న ల చేతుల మీదుగా క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ టీ మీడియా ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ప్రజలకు ఎప్పటికప్పుడు వార్తలను అందిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు చేరవేయడంలో అగ్రభాగన ఉండాలని మరింత ఆదరణ పొందాలని రామకృష్ణాపూర్ ఎస్సై ఆకాంక్షించారు.ఈ ఆవిష్కరణలో సునీల్ పాల్గొన్నారు.



## దాదేవి కళ్యాణోత్సవంలో పాల్గొన్న సింగిరెడ్డి వాసంతి

**టీ మీడియా, జనవరి 13, వనపర్తి బ్యూరో :**
విఠలేశ్వర పాండు రంగస్వామి దేవాలయములో కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది.ఇట్టి కళ్యాణానికి కౌన్సిలర్ బండారు కృష్ణ ఆహ్వానం మేరకు సింగిరెడ్డి వాసంతి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు సింగిరెడ్డి వాసంతి కి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. వాసంతి వెంట వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్, బండారు.కృష్ణ,కాగితాల.లక్ష్మినారాయణ, డ్యానియల్, పాపిశెట్టి శ్రీనివాసులు,పాండు శెట్టి, జగదీష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.



## టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ

**టీ మీడియా,జనవరి 13,చిన్నంబావి:**
చిన్నంబావి మండలం గడ్డ బస్వపురం గ్రామంలో టీ మీడియా 2025 నూతన క్యాలెండర్ ను మాజీ సర్పంచ్ మందడి సత్యరాణి, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మందడి సత్యరాణి, టీ మిడియా రిపోర్టర్ రమేష్, వార్డ్ మెంబర్ లక్ష్మి కృష్ణ, నర్సమ్మ, వనజ, తదితరులు, పాల్గొన్నారు.

# పల్లెల్లో వైద్యం పటిష్ట పరిచేందుకు ప్రత్యేక చర్యలు

- రాష్ట్రస్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ఒకే వైద్యం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




**టీ మీడియా, జనవరి 13, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం ఇరిగేషన్ పై ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ప్రభుత్వ పరంగా అందించే వైద్యం మెరుగ్గా అందించేందుకు తగిన చర్యలు చేపట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పద్మభూషణ్ డాక్టర్ ప్రసాద్ రావు సారధ్యంలో జన విజ్ఞాన వేదిక సంస్థ సోమవారం వనపర్తి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన పద్మభూషణ్ అవార్డు గ్రహీత ప్రసాద్ రావుని పూలమాలలు శాలువా జ్ఞాపికలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం పరిధిలో వైద్య సేవలను బలోపేతం కావలసిన మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేశామని జిల్లా కేంద్రానికి 502 బెడ్ల నూతన ఆసుపత్రి మంజూరు అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక చేపట్టే కార్యక్రమాలకు తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి, జన విజ్ఞాన వేదిక సమన్వయకర్త నరేందర్, నారాయణ, జితేందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, కౌన్సిలర్ విభూతి నారాయణ, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పందెం కొట్టు థార్ కారు పట్టు

- కోడిపందాల్లో ఈ బరి చాలా కాస్ట్లీ



**టీ మీడియా ,డిసెంబర్ 13, దెందులూరు:**
ఆంధ్రప్రదేశ్‌లో కోడిపందాలు జోరుగా సాగుతున్నాయి. పోలీసుల ఆంక్షలను లైట్ తీసుకున్న నిర్వాహకులు గతంలో కంటే రెట్టించిన ఉత్సాహంతో కోడిపందాలను నిర్వహిస్తున్నారు. గుండాట, జూదం కూడా కోడిపందాల బరుల దగ్గరే నిర్వహిస్తున్నారు. మినీ స్టేడియాలను తలపించేలా కోడి పందాల బరులను సిద్ధం చేశారు నిర్వాహకులు. ఉభయగోదావరి జిల్లాలతో పాటు విజయవాడ, కృష్ణాజిల్లాల్లో చాలాచోట్ల కోడిపందాలను ప్రారంభించారు. భారీ స్క్రీన్లు, ఎల్ఈడీ వెలుగుల్లో కోడిపందాలను నిర్వహిస్తున్నారు. షెడ్యూల్ ప్రకటించి మరీ కోడిపందాలు నిర్వహిస్తోన్నారు. దెందులూరులో కె పి ఎల్ అంటే కోడిపందాల ప్రీమిర్ లీగ్‌ను నిర్వహిస్తున్నారు. కాళ్లకు కత్తులతో పందెం కోళ్లు తలపడుతున్నాయి. పందాల్లో పాల్గొనేందుకు ఏపీ నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి విదేశాల నుంచి కూడా పందెంరాయుళ్లు ఏపీకి చేరుకున్నారు.కాగా.. కాకినాడ రూరల్ పెనుగుదురులో కోడిపందాల విజేతలకు రూ.25 లక్షల విలువ గల మహేంద్ర థార్ జీప్ బహుమతిని అందజేయనున్నారు.. జిల్లాలోనే అతిపెద్ద బరిగా పెనుగుదురు నిలిచింది.. నిర్వాహకులు ప్రకటించిన బహుమతితో ఇక్కడ పందెం పోటీలలో పాల్గొనడానికి పందెం రాయుళ్లు ఆసక్తి చూపుతున్నారు.. పండుగ మూడు రోజులు పాటు 63 జతల జోడు పందేలు ఉంటాయని అందులో మెజారిటీ పందేలు గెలిచిన వారికి జీప్ గిఫ్ట్ గా ఇస్తామని నిర్వాహకులు తెలిపారు.. ఈ ఆఫర్‌తో ఈ బరిపై క్రేజ్ పెరుగుతోంది.. ఒక్క బరిలోనే దాదాపు రూ.5 కోట్లకు పైగానే పందేలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు.

# దళిత ఓట్లపై బీజేపీ గురి

- 30 నియోజకవర్గాలపైనే స్పెషల్ ఫోకస్
- ఢిల్లీలో అధికారం కోసం వ్యూహాలు



**టి మీడియా, జనవరి 13,ఢిల్లీ:**
దిల్లీ శాసనసభ ఎన్నికలపై భారతీయ జనతా పార్టీ దృష్టి సారించింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ సర్కార్ నుంచి ప్రభుత్వాన్ని చేజిక్కించుకోవాలని కమలదళం వ్యూహాలను రచిస్తోంది. ఈ క్రమంలో 12 ఎస్?సీ రిజర్వుడ్ సీట్లు, మెజారిటీ దళిత ఓట్లు ఉన్న 30 నియోజకవర్గాలపై దృష్టి సారించింది. ఈ మేరకు కాషాయ దళం ప్రణాళికలు రచిస్తోంది.

**బోణీ కొట్టని బీజేపీ**
2015, 2020 దిల్లీ శాసనసభ ఎన్నికల్లో 12 ఎస్?సీ రిజర్వుడ్ నియోజకవర్గాలలో బీజేపీ బోణీ కొట్టలేకపోయింది. అంతకుముందు జరిగిన ఎన్నికల్లోనూ 2-3 సీట్లతోనే సరిపెట్టుకుంది. దీంతో ఫిబ్రవరిలో జరిగే శాసనసభ ఎన్నికల్లో ఎస్?సీ రిజర్వుడ్ స్థానాల్లో మెజార్టీ సీట్లు దక్కించుకోవాలని బీజేపీ భావిస్తోంది. ఈ క్రమంలో దళిత ఓటర్ల ప్రాబల్యం ఉన్న నియోజకవర్గాల్లో బీజేపీ తన పనితీరును గణనీయంగా మెరుగుపరుచుకోవాలని ఆశాభావం వ్యక్తం చేస్తోందని ఆ పార్టీ నాయకుడు ఒకరు తెలిపారు.
దిల్లీలో దళిత ఓటర్ల ప్రాబల్యం 30 నియోజకవర్గాల్లో ఉంది. వాటిలో 12 ఎస్?సీ అభ్యర్థులకు రిజర్వ్ చేసినవి. వీటిలో దళిత ఓటర్లు 17- 45 శాతం వరకు ఉన్నారు. అలాగే రాజేంద్ర నగర్, చాందినీ చౌక్, ఆదర్శ్ నగర్, షాహ్దరా, తుగ్లక్‌బాద్, బిజ్వాసన్ సహా మరో 18 నియోజకవర్గాల్లో 25 శాతం వరకు దళిత ఓటర్లు ఉన్నారు. అందుకే గత కొన్ని నెలలుగా దళితుల ఓట్లను ఆకర్షించేందుకు బీజేపీ ఎస్?సీ మోర్చా అక్కడ తీవ్రంగా పనిచేస్తోంది" అని బీజేపీ నాయకుడు తెలిపారు.

**ఆ నియోజకవర్గాలపై బీజేపీ నజర్!**
దళిత ఓటర్ల ప్రాబల్యం ఉన్న 30 నియోజకవర్గాల్లో సీనియర్ ఎస్?సీ కార్యకర్తలను విస్తారక్?లుగా నియమించామని దిల్లీ బీజేపీ ఎస్?సీ మోర్చా చీఫ్ మోహన్ లాల్ గిహారా తెలిపారు. ఈ నియోజకవర్గాల్లోని దళిత ఓటర్లను వ్యక్తిగతంగా సంప్రదించడానికి విస్తారక్ ప్రతి పోలింగ్ బూత్?కు 10 మంది దళిత యువకులను నియమించారని పేర్కొన్నారు.
మోదీ సర్కార్ చేసిన అభివృద్ధి పనులు, 10ఏళ్ల పాలనలో ఆప్ వైఫల్యాలను ప్రచారక్?లు ఓటర్లకు వివరిస్తారు. అలాగే ఎన్నికల ప్రచారానికి ఉత్తర్?ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, హరియాణాకు చెందిన 55 మంది దళిత నేతలు ప్రచారానికి వస్తారు. గతేడాది డిసెంబర్ నుంచి పార్టీ ఈ నియోజకవర్గాల్లో రాజకీయ ప్రభావశీలులు, నిపుణులు, సమాజంలోని ప్రముఖులను సత్కరించడానికి 'ఎస్?సీ స్వాభిమాన్ సమ్మేళన్' నిర్వహిస్తోంది. ఇప్పటివరకు 15 ఎస్?సీ స్వాభిమాన్ సమావేశాలు జరిగాయి. ప్రతి సమావేశానికి ఒక సీనియర్ బీజేపీ నేత హాజరయ్యారు" అని దిల్లీ బీజేపీ ఎస్?సీ మోర్చా చీఫ్ మోహన్ లాల్ గిహారా తెలిపారు.

**ఒకే అభ్యర్థితో మూడో జాబితా**
దిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ మూడో జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో ఒకే ఒక్క అభ్యర్థిని ఖరారు చేసింది. ముస్తఫాబాద్ నుంచి మోహన్ సింగ్ బిస్త్?ను బరిలోకి దించింది. దేశ రాజధానిలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా, తాజా జాబితాతో కలిపి బీజేపీ ఇప్పటివరకు 59 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. తొలి, రెండో జాబితాలో చెరో 29 మంది అభ్యర్థులను ఖరారు చేసింది.

# సంవత్సరాలలో 20 లక్షల ఇండ్ల నిర్మాణం



**(మొదటిపేజీ తరువాయి...)**
చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. శంకుస్థాపన చేసిన నమూనా ఇంటిని పండుగ సందర్భంగా ఈ రోజు ప్రారంభిస్తున్నామని తెలిపారు.రాబోయే నాలుగు సంవత్సరాలలో తమ ప్రభుత్వం 20 లక్షలకు తగ్గకుండా పేదల కోసం ఇండ్లు నిర్మిస్తుందని అన్నారు. గతంలో ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు పూర్తి చేసి అర్హులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఎక్కడా దళారీలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడత లలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిల దశకు వచ్చాక లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇళ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయలు, మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు.రాష్ట్ర కేబినెట్ నిర్ణయం మేరకు జనవరి 26 నుంచి 4 పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతు భరోసా క్రింద వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం, రైతు కూలీల కుటుంబాలకు సంవత్సరానికి 12 వేలు, అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభమవుతుందని అన్నారు.అనంతరం మంత్రి కూసుమంచి మండలం దుబ్బతాండ లో రూ. 146.16 లక్షల వ్యయంతో నిర్మించిన 29 ఇండ్లను ప్రారంభోత్సవం చేశారు. ఇండ్ల నిర్మాణంతో పాటు మౌళిక వసతుల కల్పన చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,లి రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పట్టుదలతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ పథకాల అమలు చేస్తున్నారని అన్నారు. జనవరి 26 నుంచి 4 కొత్త పథకాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి పేదలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా 400 చదరపు అడుగుల స్థలంలో 5 లక్షల రూపాయలతో నమూనా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరిగిందని, ప్రతి మండలంలో నమూనా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, పేద ప్రజలకు అందించే 5 లక్షల రూపాయలతో ఇండ్లు పూర్తవుతుందనే విశ్వాసం కల్పించేలా నమూనా ఇల్లు ఉందని అన్నారు.మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన ఇంటి నిర్మాణ పనులను 20 రోజుల వ్యవధిలో నమూనా ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేసిన ఈఈ పంచాయతీ రాజ్ కు అదనపు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌజింగ్ పిడి బి. శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిపిఓ ఆశాలత, ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**టీ మీడియా ,డిసెంబర్ 13, మక్తల్ :**
మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక బురాన్ గడ్డ లో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , కాలనీలోనీ పలు సమస్యల గురించి కాలని వాసులతో కలిసి పరిశీలిస్తున్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా వాకిటి శ్రీహరి. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు శంశోద్దీన్ , ఫయాజ్, రహీం పటేల్, నయుమ్,, మంజూర్, రఫీ,నవాజ్, హమీద్ పటేల్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్



**టీ మీడియా, జనవరి 13,కరీంనగర్:**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని హైదరాబాద్‌లో కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ న్యూస్ ఛానెల్ డిబేట్ కార్యక్రమంలో పాల్గొని వస్తుండగా కౌశిక్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈరోజు (జనవరి 13న) సాయంత్రం కౌశిక్‌రెడ్డిపై కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఫిర్యాదు చేశారు. నిన్న కరీంనగర్ కలెక్టరేట్‌లోని జిల్లా సమీక్షా సమావేశంలో సంజయ్ ప్రసంగాన్ని కౌశిక్‌రెడ్డి అడ్డుకున్నారు. ప్రజా సమస్యలపై సంజయ్ మాట్లాడుతుంటే తన విధులకు భంగం కలిగించారని సంజయ్ స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేశారు.

## లారీ, కారు ఢీ-తండ్రి కుమారుడు దుర్మరణం




**టీ మీడియా, జనవరి 13,పెద్దపల్లి బ్యూరో :**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో సోమవారం ఉదయం ఆగి ఉన్న లారీని, కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో తండ్రీకొడుకులు మృతి చెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. గాయపడిన వారిని కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. గోదావరిఖని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో 11 నెలల బాబు ప్రాణాలు కోల్పోయాడు.

**మృతుడు సింగరేణి కార్మికుడు**
హైదరాబాద్ నుంచి గోదావరిఖనికి వస్తుండగా గాంధీ నగర్ లో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సింగరేణి కార్మికుడు సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా చికిత్స పొందుతూ అతని 11 నెలల కుమారుడు సాత్విక్ కూడా చనిపోయాడు. ప్రమాదంలో గాయపడిన కుటుంబ సభ్యులను మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు.

## న్యూ ఇయర్ వేడుకలే కార్చిచ్చుకు కారణమా?

**(మొదటిపేజీ తరువాయి...)**
బలమైన గాలులు తోడు కావడం వల్ల కార్చిచ్చు రాజుకొన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారని వాషింగ్టన్ పోస్టు పేర్కొంది. ఉపగ్రహ చిత్రాలు, రేడియో కమ్యూనికేషన్లు, స్థానికులను ఇంటర్వ్యూ చేసిన అనంతరం పాలిసేడ్స్ ఫైర్ అక్కడే మొదలైందని ఆ పత్రిక తెలిపింది. అంతేకాకుండా తొలుత అగ్నిప్రమాదాన్ని వేగంగా అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది ఈ కార్చిచ్చు చెలరేగిన సమయంలో మాత్రం వేగంగా స్పందించలేదని స్థానికులు తెలిపినట్టు కథనంలో వెల్లడించింది.మరోవైపు కార్చిచ్చును అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా యత్నిస్తున్నారు. కొన్ని రసాయనాలు కలిపిన ఫోస్ చెక్ అనే మిశ్రమాన్ని దాదాపు 9 విమానాలు, 20 హెలికాప్టర్ల సాయంతో మంటలు వ్యాప్తి చెందుతున్న ప్రాంతాల్లో వెదజల్లుతున్నారు. గులాబి రంగులో ఉన్న ఆ పదార్థం అక్కడి నిర్మాణాలు, మొక్కలపైనా పడి అగ్ని కీలల వ్యాప్తిని నెమ్మదింపజేస్తుందని అధికారులు తెలిపారు.

**అగ్నిమాపక సిబ్బంది దుస్తుల్లో దొంగలు**
సంపన్న ప్రాంతమైన పాలిసేడ్స్ సహా ఇతర ప్రాంతాల్లో విలువైన వస్తువులను వదిలేసి వేలాది మంది ఇళ్లను ఖాళీ చేశారు. ఇదే అదనుగా దొంగలు చెలరేగిపోతున్నారు. వారిలో ఒకరు ఏకంగా అగ్నిమాపక సిబ్బంది దుస్తుల్లో అక్కడ సంచరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం ఖాళీ ఇళ్లను కాపాడేందుకు 400 మంది నేషనల్ గార్డ్స్‌ను అక్కడ మోహరించారు. ఇప్పటివరకు 29 మంది దొంగలను అరెస్టు చేసినట్లు లాస్ ఏంజెలెస్ అధికారులు వెల్లడించారు.

**ప్రాణాంతకంగా ప్రైవేటు డ్రోన్లు**
లాస్ ఏంజెలెస్‌లో ప్రైవేటు డ్రోన్లు అగ్నిమాపక విమానాలకు ప్రాణాంతకంగా మారాయి. తాజాగా ఓ డ్రోన్ సూపర్ స్కూపర్ విమానాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో విమానం కాస్త దెబ్బతింది. అసలే వనరులు చాలక లాస్ ఏంజెలెస్ ఇబ్బందిపడుతున్న వేళ ఈ డ్రోన్లు తలనొప్పిగా మారాయి. తాజాగా ఆ డ్రోన్ ఆపరేటర్ కోసం ఎఫ్‌బీఐ గాలింపు మొదలుపెట్టింది.

**మృతుల సంఖ్య 24**
ఇప్పటివరకు ఈ కార్చిచ్చు వల్ల మరణించిన వారి సంఖ్య 24కు పెరిగింది. ఏటోన్‌లోనే అత్యధికంగా 16 మంది ప్రాణాలు కోల్పోగా, పాలిసేడ్స్‌లో 8 మంది మృతి చెందారు. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు భావిస్తున్నారు. పాలిసేడ్స్‌లో 23,707 ఎకరాలను, ఏటోన్‌లో 14,117 ఎకరాలను, కెన్నెత్‌లో 1,052 ఎకరాలను, హుర్స్టెట్‌లో 779 ఎకరాలను కార్చిచ్చు దగ్ధం చేసింది. మొత్తం 12వేల నిర్మాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. దాదాపు 160 చదరపు కిలోమీటర్లు కాలిబూడిదయ్యాయి.

## రూ.10 లక్షలలోపు పెండింగ్ బిల్లులు విడుదల

**(మొదటిపేజీ తరువాయి...)**
జీపీఎఫ్ పెండింగ్ బకాయిలు, సీపీఎస్‌కు రూ.300 కోట్లు, టి డి ఎస్ కింద రూ.260 కోట్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.788 కోట్లు విడుదల చేయనున్నట్టు తెలిపారు. వీటితో పాటు రూ.10 లక్షలలోపు బిల్లులు పెండింగ్ ఉన్న 26 వేల మంది కాంట్రాక్టర్లకు రూ.506 కోట్లు చెల్లించబోతున్నామన్నారు మంత్రి పయ్యావుల కేశవ్. ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులకు మొదటగా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. 651 చిన్న కంపెనీలకు రూ.90 కోట్ల ఇన్సెంటివ్ చెల్లించనున్నామన్నారు. విద్యుత్‌శాఖకు పెండింగ్ బిల్లుల కోసం రూ.500 కోట్లు చెల్లించడంతో పాటుఎన్టీఆర్ వైద్యసేవా కింద రూ.400 కోట్లు విడుదల చేస్తామన్నారు పయ్యావుల. మెడిసిన్స్ కోసం రూ.100 కోట్లు విడుదల చేయడంతో పాటు రైతులకు కౌలు బకాయిల కోసం రూ.241 కోట్లు రిలీజ్ చేస్తామన్నారు.రాష్ట్రం ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అనేక వర్గాలకు లబ్ది చేకూరేలా ఉండేందుకే ఈ నిర్ణయాలు తీసుకున్నామన్నారు మంత్రి పయ్యావుల కేశవ్. పడిపోయిన రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు సీఎం చంద్రబాబు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారన్నారు.

# కొచ్చిన్ తరహాలో మామునూరు ఎయిర్ పోర్టు

- ఈ ఏడాది నుంచే రాకపోకలు
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు




**టీ మీడియా, జనవరి 13 , వరంగల్:**
మామునూరు ఎయిర్ పోర్ట్?లో తొలి దశను డిసెంబరులోగా పూర్తి చేసి దేశీయ విమానాల రాకపోకలను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా కసరత్తు చేస్తోంది. నిత్యం ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులపై ఆరా తీస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లో జరిగిన విమానాశ్రయ భూ సేకరణ, ఇతర ప్రణాళికలపై వరంగల్ జిల్లా కలెక్టరు సత్య శారదతో పాటు ఇతర అధికారులకు ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. కేరళ రాష్ట్రంలోని ప్రఖ్యాత కొచ్చి అంతర్జాతీయ విమానశ్రయాన్ని అధ్యయనం చేసి అక్కడి వసతులను ఇక్కడా అమలయ్యేలా చూడాలని చెప్పారు. దీంతో ఈ నెలాఖరులో భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి కొచ్చి విమానాశ్రయంలోని వసతులు, సౌకర్యాలపై అధ్యయనానికి వెళ్తామని సంబంధిత వర్గాలు తెలిపాయి.

**విమానాశ్రయం ప్రత్యేకతలు**
కొచ్చిన్ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ (సీఐఏఎల్) పట్టణానికి 28 కి.మీ.ల దూరంలో నెడుంబస్సేరీ ప్రాంతంలో 1213 ఎకరాల్లో కట్టారు.1999 మే 25న అప్పటి రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ కొచ్చిన్ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ ప్రారంభించారు.ఏ ప్రాంతంలో నుంచైనా చేరుకునేలా 56 రేడియల్ రోడ్లను నిర్మించారు.సమీప పర్యాటక ప్రాంతాలైన పథనంతిట్ట, ఎర్నాకులం, కొట్టాయం, అలిప్పి నుంచి నేరుగా చేరుకులా ఎక్స్‌ప్రెస్ జాతీయ రహదారులను నిర్మించారు.ప్రభుత్వ -ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)లో నిర్మించిన తొలి ఎయిర్ పోర్ట్ ఇది.32 దేశాలకు చెందిన 10 వేల మంది ఎన్ఆర్ఐలు ఈ విమానాశ్రయ నిర్మాణానికి నిధులు ఇచ్చారు.కేరళలోని ఎర్నాకులం జిల్లా కేంద్రం కొచ్చిన్. ఇది సముద్ర తీర పట్టణం. కొచ్చి మహానగర జనాభా 31 లక్షలు. అక్షరాస్యత 98%.కొచ్చిన్ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ నుంచి ప్రస్తుతం 31 అంతర్జాతీయ, 22 దేశీయ గమ్యస్థానాలకు విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి.పూర్తిగా సోలార్ విద్యుత్తుతో నడిచే విమానాశ్రయాల్లో అంతర్జాతీయంగా మొదటి స్థానంలో ఉంది.తొలుత దేశీయ విమానాల రాకకు టెర్మినల్‌లను నిర్మించారు. అనంతరం దశల వారీగా విస్తరణ చేశారు. ప్రస్తుతం మూడు టెర్మినళ్లు ఉన్నాయి. ఒకటి దేశీయ, రెండోది అంతర్జాతీయ విమానాల రాకపోకలకు సేవలు అందిస్తోంది. మరో దానిలో కార్గొ సేవలను నిర్వహిస్తున్నారు.2023 - 2024లో 1.08 కోట్ల ప్రయాణికులు రాకపోకలు సాగించారు. ప్రయాణికుల రాకపోకల పరంగా దేశంలోనే 8వ స్థానంలో ఉంది.

**అభివృద్ధికి ఆస్కారం**
వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ ప్రారంభమైతే కొచ్చిన్ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ మాదిరిగానే ఇక్కడా సమీప పర్యాటక ప్రాంతాలైన భద్రాచలం, రామప్ప, లక్నవరం, మేడారానికి మరింతగా సందర్శకులు పెరుగుతారని రాష్ట్ర ప్రభుత్వం అనుకుంటోంది. టైర్ 2 పట్టణాల్లోనూ ఐటీ విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఎయిర్ పోర్ట్ కీలకంగా మారనుంది.దేశీయ విమానాల రాకపోకలు ప్రారంభమైతే దశల వారీగా అంతర్జాతీయ సర్వీసులను ఇక్కడి నుంచి ప్రారంభిస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.మరో 253 ఎకరాల భూ సేకరణ : దాదాపు 1000 ఎకరాల్లో విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే 700 ఎకరాలుండగా మరో 253 ఎకరాల భూ సేకరణకు ప్రభుత్వం రూ.205 కోట్లు మంజూరు చేసింది. ప్రత్యేక కమిటీ ద్వారా రైతులను ఒప్పించి వారికి త్వరితగతిన పరిహారం అందించి ఈ నెలాఖరులోగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. మొదటి దశ విమానాల రాకపోకలకు వీలుగా మార్చిలో టెర్మినల్‌లను నిర్మించేందుకు ఆకృతులను తయారు చేసి, అనంతరం వాటికి టెండర్లు పిలవాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది.రహదారుల విస్తరణ : ఉత్తర తెలంగాణలో మరో ముఖ్య పట్టణమైన కరీంనగర్‌తో పాటు ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రజలు వరంగల్ మామునూరు విమానాశ్రయం నుంచే రాకపోకలు సాగించేలా రహదారులను మెరుగుపరుస్తారు. ప్రస్తుతం వరంగల్ - కరీంనగర్ మధ్య 80 కి.మీ. మేర నేషనల్ హైవే విస్తరణ పనులు జరుగుతున్నాయి. వరంగల్ - ఖమ్మం నేషనల్ హైవే ప్రస్తుత రద్దీకి అనుగుణంగా లేదు. నల్గొండ జిల్లా ప్రజలను ఓరుగల్లుతో అనుసంధానించేందుకు వరంగల్ - దంతాలపల్లి -సూర్యాపేట వరకు 2 వరుసల నేషనల్ హైవే ఉంది. దీన్ని నాలుగు వరుసలుగా విస్తరణ చేయాల్సి ఉంది.ఓరుగల్లు నుంచి 15 కి.మీ. దూరంలో ఉన్న మామునూరుకు వరంగల్, హనుమకొండ, కాజీపేట 3 నగరాల నుంచి రేడియల్ రహదారులు నిర్మించాలి. నగర ఇన్నర్, అవుటర్ రింగురోడ్లను ఎయిర్ పోర్టుతో అనుసంధానిస్తారు.

# మహా కుంభమేళా ప్రారంభం

- భక్త జనసంద్రమైన ప్రయాగ్‌రాజ్
- 35 కోట్ల మంది దర్శించుకునే అవకాశం


**టీ మీడియా, జనవరి 13 , ప్రయాగ్‌రాజ్ :**
ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా ఘనంగా ఆరంభమైంది. గంగా, యమునా, సరస్వతీ నదుల సంగమ ప్రదేశమైన ఉత్తర్?ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. పుష్య పౌర్ణమి అయిన సోమవారం తెల్లవారుజాము నుంచే లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమానికి చేరుకొని పవిత్ర స్నానాలు చేస్తున్నారు. భక్తుల పూజలతో ఈ ప్రాంతం దేదీప్యమానంగా వెలుగుతోంది. ఉదయం 7.30 గంటల సమయానికే దాదాపు 35 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలు ఆచరించారని ప్రయాగ్‌రాజ్ అధికారులు వెల్లడించారు.

**దేశవిదేశాల నుంచి తరలివస్తున్న భక్తులు**
45 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి కోట్ల మంది భక్తులు, పర్యటకులు వస్తున్నారు. సుమారుగా 35 కోట్ల మంది వస్తారని యూపీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. దీంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలతో పాటు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. నదిలో నిరంతరం పహారా కాసేందుకు ప్రత్యేకంగా తేలియాడే పోలీసుస్టేషన్‌ను ఏర్పాటుచేశారు. అటు చిన్నచిన్న పడవలపై భద్రతా సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్నారు.

**ఆధ్యాత్మిక వారసత్వం : మోదీ**
మహా కుంభమేళా ప్రారంభమైన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. "భారతీయ విలువలు, సంస్కృతిని గౌరవించే కోట్లాది మందికి ఇది చాలా ప్రత్యేకమైన రోజు. ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా ప్రారంభమైంది. విశ్వాసం, భక్తి, సంప్రదాయాల సంగమంతో ఎంతో మందిని ఒకచోట చేర్చింది. మన దేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఈ వేడుక ప్రతిబింబిస్తుంది. పవిత్ర స్నానాలు ఆచరించి, భగవంతుడి ఆశీస్సులు తీసుకునేందుకు లెక్కలేనంతమంది రావడం ఎంతో సంతోషంగా ఉంది" అని మోదీ రాసుకొచ్చారు.

**భారీ భద్రతా ఏర్పాట్లు**
10,000 ఎకరాల్లో కుంభమేళాకు ఏర్పాట్లు జరిగాయని, ఏ సమయంలోనైనా 50 లక్షల మంది నుంచి కోటి మంది ఉండగలిగేలా సౌకర్యాలను కల్పించామని సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇప్పటికే వెల్లడించారు. ఇది మతపరమైన కార్యక్రమం మాత్రమే కాదని, సామాజిక, ఆధ్యాత్మిక ఐక్యతకు చిహ్నమని పేర్కొన్నారు. అలాగే భక్తులకు సౌకర్యాల కల్పన కోసం ఆధునిక సాంకేతిక సహకారాన్ని విస్తృతంగా వాడుకుంటున్నట్లు ఆయన తెలిపారు.యాత్రికులకు ఇబ్బంది లేకుండా 1.6 లక్షల టెంట్లను, 1.5 లక్షల మరుగు దొడ్లను నిర్మించారు.భద్రత కోసం 55 పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 45,000 మంది పోలీసులను మోహరించారు.పారా మిలటరీ బలగాలతో భద్రతను కట్టుదిట్టం చేశాయి. సీసీ కెమేరాలు, డ్రోన్లతో నిఘా పెట్టారు. అశ్వక దళాన్ని కూడా మోహరించారు. కుంభమేళా కోసం ప్రత్యేకంగా సీనియర్ ఐపీఎస్‌లను పర్యవేక్షక అధికారులుగా నియమించారు.
సాధువులకు సంబంధించిన 13 అఖాడాలు కుంభమేళాలో భాగం కానున్నాయి.ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాధువులు, సాధ్వీలు, నాగా సాధువులు, కల్పవాసీలు, భక్తులకు స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.ఆదివారం నాటికే లక్షల మంది భక్తులు ప్రయాగ్‌రాజ్ చేరుకున్నారు. శనివారం 25 లక్షల మంది పవిత్ర స్నానాలు చేశారు.తెలుగుతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ భాషల్లోనూ సేవలందించే కాల్ సెంటర్లను ఏర్పాటు చేశారు.

## తిరుమల లడ్డూ కౌంటర్‌లో అగ్నిప్రమాదం



**టీ మీడియా ,డిసెంబర్ 13,తిరుమల:**
తిరుమలలో అపశృతి చోటు చేసుకుంది. తిరుమలలోని లడ్డూ పంపిణీ కౌంటర్‌లో సోమవారంనాడు స్వల్ప అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. 47 వ కౌంటర్‌లో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. భక్తులు భయంతో బయటకు పరుగులు తీశారు. వెంటనే సిబ్బంది స్పందించి మంటలు.. ఇతర కౌంటర్లకు పాకకుండా ఆర్పివేశారు. సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో భారీ ప్రమాదం తప్పింది.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా లడ్డూ పంపిణీ కౌంటర్‌లో స్వల్ప అగ్ని ప్రమాద ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో పెద్దగా నష్టమేమీ జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. లడ్డూ ప్రసాదం పంపిణీ చేసే సమయంలో అగ్నిప్రమాదం జరగడంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు

**(మొదటిపేజీ తరువాయి...)**
షరతులన్నింటికి అర్హులైతే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రెండు దశలలో రూ.12 వేల ఆర్థిక సాయం పొందుతారు. తెలంగాణలోని ప్రతి గ్రామ పంచాయతీలో జనవరి 21 నుండి 24వ తేదీ వరకు గ్రామసభ నిర్వహిస్తారు. అందులో లబ్ధిదారుల ముసాయిదా జాబితాను చదివి వినిపిస్తారు. అనంతరం అర్హుల తుది జాబితాను ఆమోదించడం జరుగుతుంది. ఒకవేళ గ్రామ సభలో ఎవరైనా, ఏవైనా అభ్యంతరాలు ఎదుర్కుంటే, సంబంధిత ఎంపీడీఓ వాటిని పరిశీలన చేసి, నిర్ణీత గడువు లోపు సమస్యను పూర్తిగా తెలుసుకుని పరిష్కరిస్తారు.అనుసంధానం' కాని వారిలో గుబులు : ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయం పథకం కింద నగదు పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆధార్, జాబ్ కార్డులు, బ్యాంకు పాస్‌పుస్తకాలు అనుసంధానం కాని, వాటిలో తప్పులుదొర్లిన 'ఉపాధి' కూలీలు కొంత ఆందోళన చెందుతున్నారు. ఈ తప్పులను ఈ నెల 25వ తేదీలోపు సవరించాలని పంచాయతీరాజ్ శాఖ, ఆయా జిల్లాల్లోని అధికారులను ఆదేశించింది.మొత్తం 6,92,921 మంది ఆధార్‌కార్డులలో తప్పులు ఉండగా, ఆదివారం (జనవరి 12) వరకు 4,99,495 మంది సంబంధించిన కార్డులను సవరించారు. జాబ్ కార్డులు, బ్యాంకు పాస్‌పుస్తకాల్లో నమోదైన తప్పులను కూడా సవరిస్తున్నారు. అధికారులు నిర్ణీత గడువులోగా తప్పులను సవరిస్తారా? ఆధార్ లింక్ పూర్తవుతుందా? తమకు రూ.12 వేల సాయం అందుతుందా? అని నిరుపేద కూలీలు ఆందోళన చెందుతున్నారు.




## తెలంగాణలో చరిత్రాత్మక పథకాలు అమలు

- ఇలాంటివి దేశంలో ఎక్కడా లేవు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**టీ మీడియా, జనవరి 13,ఖమ్మం :**
తెలంగాణలో తమ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణం, ధాన్యం బోనస్ చారిత్రాత్మకమైన పథకాలు తెలంగాణ సర్కార్ ఇస్తుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు 45 వేల కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. రైతు భరోసాకు రూ.19 వేల కోట్ల రూపాయలు ఆత్మీయ భరోసాకు 2 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందని వివరించారు.

**ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు**
ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి స్కీంలో కన్ఫ్యూజ్ లేదన్నారు. పథకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే, ఉపాధి హామీ పథకంలో సభ్యులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులు అని వెల్లడించారు. ఇందులో సెంట్ భూమి లేని వారికి వర్తిస్తుంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన స్పష్టత ప్రభుత్వం దగ్గర ఉంది. అధికారులు ఇందిరమ్మ కమిటీలు సమన్వయంతో పని చేయాలి అని సూచించారు. గ్రామాల్లో ముడు చోట్ల ఫ్లెక్సీలని ఏర్పాటు చేయాలని తెలిపారు.